# ఆగమాగం ఓటేస్తే రైతు బతుకు ఆగమే!



### మళ్లీ పైరవీకారుల రాజ్యం వస్తది..

'ధరణి'ని తీసేస్తే మళ్లీ పైరవీకారుల రాజ్యం వస్తది. ఎమ్మార్వో ఆఫీస్‌లో ఏ పని కావాలన్నా పైసలు ఇయ్యాల్సిందే. 'ధరణి'తో నిమిషాల వ్యవధిలోనే భూముల రిజిస్ట్రేషన్లు పూర్తవుతున్నాయి. రైతులకు నష్టం కలిగే మాటలు చెప్పే కాంగ్రెస్ అధికారంలోకి రాదు. మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం రావడం ఖాయం. సీఎం కేసీఆర్ వెంటే నడుస్తాం.

– మ్యాగుడెం హన్మంతు, కుమ్మరిగూడ(షాబాద్)



### గతంలో పేర్లు మార్చేవారు..

కాంగ్రెస్ హయాంలో వీఆర్వోలు పహణీలలో పేర్లు మార్చేవారు. దీంతో రైతులు ఎన్నో ఇబ్బందులు పడేవాళ్లు. ధరణి పోర్టల్ పట్టాలు పక్కాగా అవుతున్నయ్. ధరణి వచ్చాకే రైతుల భూములకు రక్షణ ఏర్పడింది. ధరణిని తీసేసే కాంగ్రెస్ పార్టీని ఓడిస్తం. బీఆర్ఎస్‌ను గెలిపిస్తం. కారుగుర్తుకు ఓటు వేస్తం.

– వెంకటేశ్, మల్లారెడ్డిగూడ (చేవెళ్లటౌన్)



### రైతుల జీవితాలతో ఆటలు ఆడొద్దు..

ధరణి పోర్టల్‌ను రద్దు చేస్తామంటున్న కాంగ్రెస్.. రైతుల జీవితాలతో ఆటలు ఆడుకోవద్దు. రైతులతో పెట్టుకున్నోళ్లు బాగుపడలే. గతంలో రికార్డుల్లో అన్ని చిక్కులే. ధరణి వచ్చాకే రైతుల భూములు భద్రంగా ఉన్నాయి. సీఎం కేసీఆర్‌కే మా మద్దతు. మళ్లీ బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం.

– మర్రి సంపతీశ్వర్‌రెడ్డి బ్రహ్మణపల్లి



### కాంగ్రెస్ హయాంలో కరెంట్ కష్టాలు..

కాంగ్రెస్‌కు ఓటు వేస్తే రైతులకు కరెంట్ కష్టాలు మళ్లీ తప్పవు. రైతు కష్టాలు తెలిసిన సీఎం కేసీఆర్ 24 గంటల కరెంట్ ఇస్తుండు. 3గంటల కరెంట్ ఇస్తే ఎలా సరిపోతుంది. కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మం. కాంగ్రెస్ పార్టీని చిత్తుగా ఓడిస్తం. బీఆర్ఎస్ పార్టీకే రైతులంతా జైకొడుతరు.

– శ్రీనివాస్ రెడ్డి, మల్లారెడ్డి గూడ (చేవెళ్లటౌన్)



### గతంలో భూసమస్యలు ఎదుర్కొన్నాం..

కాంగ్రెస్ మాటలు నమ్మి గతంలో భూ సమస్యలు ఎదుర్కొన్నాం. మళ్లీ మోసపోవడానికి సిద్ధంగా లేము. బీఆర్ఎస్ సర్కార్ రెవెన్యూ భూ ప్రక్షాళన చేసింది. భూ సమస్యలు తీరాయి. ధరణి పోర్టల్ రద్దు చేస్తామంటున్న కాంగ్రెస్ పార్టీని ఓడిస్తాం. రెవెన్యూ రికార్డుల్లో కౌలుదారు, అనుభవదారు కాలమ్ పెడితే భూ సమస్యలు మొదటికి వస్తాయి.

– లింగం, (షాద్‌నగర్‌రూరల్)



### కాంగ్రెస్‌కు ఓటేస్తే అంధకారమే..

కాంగ్రెస్‌కు ఓటు వేస్తే మన కండ్లు మనం పొడుచుకున్నట్లే. కాంగ్రెస్ ఓటు వేస్తే కర్ణాటక తరహాలో మన రాష్ట్రం అంధకారంగా మారుతుంది. అధికారంలోకి వచ్చేందుకు కాంగ్రెస్ పార్టీ కల్లబొల్లి మాటలు చెబుతున్నది. కాంగ్రెస్ మాటలను నమ్మే పరిస్థితుల్లో ఎవరూ లేరు. బీఆర్ఎస్‌కే మా మద్దతు. కారు గుర్తుకే ఓటు వేస్తం.

– నవీన్, హాజిపల్లి, షాద్‌నగర్‌రూరల్



### 3 గంటల విద్యుత్ సరిపోదు..

కాంగ్రెస్ నాయకులు చెబుతున్న మాటల్లో నిజం లేదు. పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు వెనక్కు తీసుకోవాలి. 3 గంటల విద్యుత్ సరిపోదు. 24 గంటల కరెంట్‌తో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేవు. కాంగ్రెస్‌కు ఈ ఎన్నికల్లో బుద్ధి చెబుతాం. సీఎం కేసీఆర్ వెంటే యావత్ తెలంగాణ రైతాంగం నిలుస్తున్నది.

– భాస్కర్‌రెడ్డి (శంకర్‌పల్లి)

### కాంగ్రెస్‌తోనే కరెంటు కష్టాలు



కాంగ్రెసోళ్లు అధికారంలో ఉన్నప్పుడు నిత్యం కరెంటు సమస్యలు ఉండేవి. ఎప్పుడు కరెంటు వస్తుందో.. ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి ఉండేది. కాని, ముఖ్యమంత్రి కేసీఆర్ అధికారంలోకి వచ్చిన తర్వాత కరెంటు కష్టాలను పారదోలేందుకు 24 గంటల కరెంటు అందజేసి ఆదుకున్నారు. ఇప్పుడిప్పుడే కష్టాల్లో నుంచి గట్టెక్కుతున్న తెలంగాణలో కాంగ్రెస్‌వాళ్లు మళ్లీ చిచ్చుపెట్టాలని చూస్తున్నారు. కాంగ్రెస్ ఓడిపోవడం ఖాయం. కేసీఆర్ ముఖ్యమంత్రి కావడం పక్కా.

– బుయ్య సుధాకర్‌గౌడ్, ఇబ్రహీంపట్నంరూరల్

### మళ్లీ పైరవికారుల రాజ్యం వస్తది..



ధరణి పోర్టల్ తొలగించి భూమాత పోర్టల్ పెడితే రెవెన్యూ కార్యాలయాల్లో పైరవికారుల రాజ్యం ఏర్పడుతుంది. డబ్బులు పెడితేగానీ పనులు కాని పరిస్థితి నెలకొంటుంది. కాంగ్రెస్ హయాంలో అధికారులు సైతం అవినీతికి పాల్పడ్డారు. కౌలుదారు చట్టంతో రైతులు, కౌలురైతులకు గొడవలు అయ్యే ప్రమాదం ఉన్నది. ఓడిపోయే కాంగ్రెస్ పార్టీ నాయకుల మాటలు మేము నమ్మం. మళ్లీ బీఆర్ఎస్ పార్టీ హ్యాట్రిక్ సాధిస్తుంది. రైతుల సంక్షేమం కోరే సీఎం కేసీఆర్ వెంటే నడుస్తం.

– లోహిత్‌రెడ్డి, కొత్తపల్లి (యాచారం)

# కాంగ్రెస్ వస్తే కష్టాలే

వ్యవసాయానికి మూడు గంటల కరెంట్ చాలని, 10 హెచ్‌పీ మోటర్లతో మూడు గంటల్లో మూడెకరాలు పారుతుందని.. అదేవిధంగా ధరణిని తాము అధికారంలోకి వస్తే తొలగిస్తామని పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేస్తున్న వ్యాఖ్యలపై రంగారెడ్డి జిల్లాలోని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. 10 హెచ్‌పీ మోటర్లు పెట్టాల్సి వస్తే భూములన్నీ బీళ్లుగా మారడం ఖాయమని పేర్కొంటున్నారు. ధరణిని తొలగించి దాని స్థానంలో భూమాత అనే పోర్టల్‌ను తీసుకొస్తే మళ్లీ కష్టాలు షురూ అవుతాయని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతులను ఇబ్బందులకు గురి చేయాలని చూస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ఈ ఎన్నికల్లో ఓటు వేయమని.. సీఎం కేసీఆర్ ప్రభుత్వానికే తమ మద్దతు అని ముక్తకంఠంతో స్పష్టం చేస్తున్నారు.



### కాంగ్రెస్‌వి మోసపూరిత మాటలు..



తెలంగాణ ప్రభుత్వం 24 గంటల కరెంట్ ఇస్తున్నది. ఎరువులు, విత్తనాలకు కొరత లేదు. కాంగ్రెస్ హయాంలో అన్ని కష్టాలే. వ్యవసాయానికి 3 గంటల కరెంట్ సరిపోతుందని రేవంత్‌రెడ్డి మాట్లాడడం సిగ్గు చేటు. కాంగ్రెస్ ఓడిపోవడం ఖాయం. బీఆర్ఎస్ గెలవడం ఖాయం.

– మంథని వీరేశం, జూపాల, మంచాల

### ధరణిపోతే కష్టాల దరువే..



అధికారంలోకి వస్తే ధరణిని తీసేస్తామని కాంగ్రెస్ పార్టీ చెప్పడం సిగ్గుచేటు. ఒకవేళ ధరణిపోతే మళ్లీ కష్టాలు మొదలైనట్టే. రెవెన్యూ అధికారుల చుట్టూ తిరగాల్సిందే. మళ్లీ మామూళ్లు ముట్టచెప్పాల్సిందే. కాంగ్రెస్‌ను ఓడించి, బీఆర్ఎస్ పార్టీని గెలిపిస్తం.

– గోశిక నర్సింహ, తారామతిపేట ఉపసర్పంచ్ (పెద్దఅంబర్‌పేట)



### పాత పద్ధతి మాకు వద్దేవద్దు..

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే పైరవీకారులు పెరుగుతారు. అందుకోసమే రైతులను నిండా ముంచాలనే పటేల్, పట్వారీ వ్యవస్థను ముందుకు తెస్తున్నారు. రైతుల కోసమే కేసీఆర్ ధరణి పోర్టల్‌ను తెచ్చారు. గ్రామ స్థాయిలో రైతుల భూములను ఇష్టం వచ్చినట్టు మార్చే పాత రాత పద్ధతి మాకు వద్దు. రైతులమంతా కేసీఆర్ సార్ తెచ్చిన ధరణి పద్ధతిలోనే నడుద్దాం. కాంగ్రెస్‌ను ఈ ఎన్నికల్లో ఓడిస్తాం.

– ఖదీర్, చిట్టిగిద్ద రైల్వేస్టేషన్, నవాబుపేట

### కాంగ్రెసోళ్లు కొని స్తారా..



రేవంత్ రెడ్డి వ్యవసాయం కోసం రైతులు 10 హెచ్‌పీ మోటర్లు పెట్టుకోవాలని చెప్పడంతోనే తెలుస్తున్నది.. వాళ్లు మోటర్లు కొనిస్తారా.. కాంగ్రెస్ పార్టీ వచ్చేది లేదు సచ్చేది లేదు.. ఆ పార్టీ నాయకులు ఏం మాట్లాడుతారో వాళ్లకే తెలువదు. రైతులంతా సీఎం కేసీఆర్‌కే మద్దతు తెలుపుతున్నరు.

– తోట బుచ్చయ్య, ఆమనగల్లు మున్సిపాలిటీ

### కాంగ్రెస్‌కు ఓటేస్తే బతుకు ఆగమే..



కాంగ్రెస్ రైతులను ఆగం చేయాలని చూస్తున్నది. 3గంటల కరెంట్‌తో వ్యవసాయ పొలంలోని ఒక మడికి కూడ నీళ్లు పారవు. 10హెచ్‌పీ మోటర్లతో రైతులకు పనిలేదు. కాంగ్రెస్ పార్టీకి రైతులందరూ ఓటుతో గుణపాఠం చెప్పాలి.

– భీక్యానాయక్, దొంతికుంట తండా, షాద్‌నగర్‌టౌన్